నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 26, అక్టోబర్ 2026 | 16 పేజీలు



## స్వర్ణగిరిలో వరుణ యాగానికి చిన్న జీయర్ స్వామి



16లో

మంగళాశాసనం ఎల్‌నినో ప్రభావం..
జల సంరక్షణకు ఆధ్యాత్మిక పిలుపు..
పవిత్రోత్సవాల్లో నాలుగో రోజు వైభవం..
చిన్న శేష, సర్వభూపాల వాహనాలపై దర్శనమిచ్చిన స్వర్ణగిరీశుడు

## డిండి ప్రాజెక్టుకు నీటి కేటాయింపు

# హర్షణీయం

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ టౌన్ అక్టోబర్ 25, ప్రభాత వార్త: నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల వినియోగం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటిని కేటా యించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందన్నారు. 6వ పేజీలో...




## సీఎంఆర్‌లో మామూళ్ల

# దందా

యాదాద్రి భువనగిరి బ్యూరో ,(ప్రభాతవార్త): రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం మరాడించి బియ్యంగా అప్పగించాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియలో అక్రమ వసూళ్ల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వానికి బియ్యం అప్పగించాలంటే సంబంధిత సిబ్బంది చేతులు తడపాల్సిందేనా? నాణ్యత పరీక్షలు, బియ్యం స్వీకరణ, గోదాముల్లో నిల్వల ప్రక్రియలో మామూళ్లకు చోటుందన్న ఆరోపణలు ఎందుకు వినిపిస్తున్నాయి? ఎఫ్‌సీఐ నుంచి సివిల్ సప్లైస్ విభాగం వరకు వేర్వేరు స్థాయుల్లో వసూళ్లు జరుగుతున్నాయన్న మిల్లర్ల ఆరోపణలు అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 2వ పేజీలో...

- బియ్యం పాస్ కావాలంటే చేతులు తడపాల్సిందేనా?
- మిల్లర్లపై వసూళ్ల ఒత్తిడి..
- అధికారుల అండతో అక్రమాలకు ఆస్కారం?
- ఎఫ్‌సీఐ నుంచి సివిల్ సప్లైస్ వరకు ముడుపుల ఆరోపణలు
- ఏసీకే కు రూ.3,100.. స్టోరేజ్ సిబ్బందికి రూ.1,400
- సివిల్ సప్లైస్‌లో ఏసీకే రూ.2,300.. డిపో నిర్వాహకులకు రూ.800
- ఐదేళ్లలో 32.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..
- సీఎంఆర్ లెక్కలపై సమగ్ర విచారణకు డిమాండ్




## జన గణనకు యంత్రాంగం

# సన్నద్ధం

2లో..

మండలాన్ని ఒక్కో ఛార్జ్‌గా విభజన
ప్రారంభమైన శిక్షణ
800 మంది జనాభాకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్

ప్రభాతవార్త, నడిగూడెం మొదటి విడత జనగణన విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో రెండవ విడత జన గణనకు యంత్రాంగం సన్నద్ధం అవుతుంది. 2027 ఫిబ్రవరిలో రెండో విడత జనగణన ప్రారంభం కానున్నందున ఇప్పటినుంచే జిల్లాల్లో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు లకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.



## ఆధునిక వ్యవసాయంతోనే అన్నదాత అభ్యున్నతి

రాష్ట్రానికి ఆదర్శంగా కట్టంగూర్ ఎఫ్‌పీఓ
వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీసీ కడవేరు సురేంద్ర మోహన్

2లో..

# జన గణనకు యంత్రాంగం సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి

మొదటి విడతలో ఎన్యుమరేటర్లు ఏ విధంగా హౌస్ లిస్టింగ్ చేశారో రెండో విడతలో కూడా అదేవిధంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి 800 మంది జనాభా కు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ గా గుర్తించి చేయ నున్నారు. గృహాల గణన చేసినప్పుడు వచ్చిన గణాంకాల ఆధారంగా ఈ బ్లాకులను గుర్తిస్తున్నారు. ఎన్యుమరేటర్లకు పని ఒత్తిడి కలగకుండా 750 నుంచి 800 మంది జనాభాను బ్లాక్ గా గుర్తించనున్నారు. ఈ బాధ్యతలను చార్జిక్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు కేటాయించి శిక్షణ ఇవ్వడం జరిగింది. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఆర్ఐలు, డిప్యూటీ తాసిల్దారులు, సీనియర్ అసిస్టెంట్లు చార్జి క్లర్కులుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీలలో వార్డు ఆఫీసర్లు, అదే స్థాయి అధికారులు పనిచేయనున్నారు. వీరందరికీ టెక్నికల్ అసిస్టెంట్ల సహాయంతో ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించి బ్లాకులను గుర్తించ నున్నారు. కేంద్ర ప్రభుత్వము పకడ్బందీగా జనగణన ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగము ఎలాంటి లోపాల చోటు చేసుకోకుండా అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. త్వరలో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ఇతర జిల్లా ఉన్నతాధికారులకు జనగణన ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. వీరితో పాటు తహసిల్దార్లకు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సైతం శిక్షణ ఇవ్వనున్నారు. ఇప్పటికే చార్జి క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. మిగిలిన వారికి కూడా శిక్షణ ఇవ్వనున్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఒక్కొక్క మండలాన్ని ఒక్కొక్క రూరల్ చార్జ్ గా పిలవనున్నారు. ఒక్కొక్క మున్సిపాలిటీని అర్బన్ చార్జ్ గా పిలుస్తారు. ఐదు మున్సిపాలిటీలు 23 మండలాలను కలుపుకొని మొత్తం జిల్లాను 28 చార్జ్ లుగా విభజించనున్నారు. సదరు చార్జ్ లలో రెండువేల కు పైగా బ్లాకులు ఉండే అవకాశం ఉంది. మరో మూడు మాసాలు మాత్రమే రెండో విడత జనగణన చేపట్టే సమయం ఉన్నందున ఈ లోపు శిక్షణా కార్యక్రమాలతో పాటు జనగణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసే పనిలో ఆ జిల్లాల యంత్రాంగం ఉంది. నల్గొండ జిల్లాలోని 33 మండలాలు, 8 మున్సిపాలిటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలు ఆరు మున్సిపాలిటీల పరిధిలో కూడా రెండవ విడత జనగణన జరగనుంది. ఆయా జిల్లాల్లో కూడా జిల్లా యంత్రాంగం రెండో విడత జనగణన ప్రక్రియపై ఫోకస్ పెట్టింది. ఒక్కొక్క మండలాన్ని ఒక్కోచార్జ్ గా విభజించి జనగణన చేయనున్నారు. మొదటి విడతలో కూడా శిక్షణ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించి పకడ్బందీగా జనగణనలో భాగంగా గృహాల గణన చేసిన సంగతి తెలిసిందే. వివరాలను సేకరించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేశారు. రెండో విడత పకడ్బందీగా చేసేందుకు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కల్పించి

# సీఎంఆర్‌లో మామూళ్ల దందా!

మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవహారంపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దృష్టి సారించి వివరాలు సేకరించ పనులు నిమగ్నమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది.

## బియ్యం పాస్ కావాలంటే మామూళ్లు అప్పగించాల్సిందేనా...!

ఎఫ్‌సీఐ పరిధిలో బియ్యం స్వీకరణ ప్రక్రియలో ఏసీకేకు రూ.3,100, నిల్వల నిర్వహణ సిబ్బందికి రూ.1,400 చొప్పున రైస్ మిల్లర్లు చెల్లించక తప్పడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సివిల్ సప్లైస్ విభాగంలో ఏసీకే సిఎంఆర్ బియ్యం డెలివరీ రూ.2,300, డిపో నిర్వాహకులకు రూ.800 చొప్పున మామూళ్లు ఇవ్వాల్సి వస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇది ఇలా ఉండగా గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో బియ్యం డెలివరీలు ఎటువంటి కొర్రీలు లేకుండా దిగుమతి కావడానికి సుమారుగా 34 కోట్ల రూపాయలు చేతులు మారయన్న ఆరోపణలు బలంగా విని పిస్తున్నాయి. బియ్యం స్వీకరణలో అనధికార చెల్లింపులు తప్పనిసరిగా మారాయన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం నాణ్యత, నిర్దేశిత ప్రమాణాలు, పరిమాణం, తేమ శాతం, నిల్వ సామర్థ్యం తదితర అంశాల ఆధారంగా స్వీకరణ ప్రక్రియ సాగాలి. అర్హత కలిగిన బియ్యాన్ని స్వీకరించేందుకు లేదా నాణ్యత లోపాలుంటే తిరస్కరించేందుకు నిర్దేశిత విధానాలే ప్రాతిపదిక కావాలి. అలాంటిది, బియ్యం పాస్ కావడానికి అధికారిక ప్రమాణాల కంటే అనధికార చెల్లింపులే కీలక మవుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే, అది ప్రభుత్వ ధాన్యం సేకరణ, సీఎంఆర్ వ్యవస్థ పారదర్శకతకు విఘాతమే.

## 32.25 లక్షల టన్నుల ధాన్యం సేకరణ



యాదాద్రి భువనగిరి జిల్లాలో 2021-22 ఖరీఫ్ సీజన్ నుంచి 2025-26 రబీ సీజన్ వరకు పది సీజన్లలో రైతుల నుంచి సుమారుగా 32,25,461 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లైస్ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇంత భారీ స్థాయిలో ధాన్యం సేకరణ, మిల్లింగ్, బియ్యం అప్పగింత, నిల్వల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి దశలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.

## సీజన్ల వారీగా ధాన్యం సేకరణ గణాంకాలు ఇలా...

2021-22 ఖరీఫ్‌లో 2,83,054 మెట్రిక్ టన్నులు, రబీలో 2,05,451 మెట్రిక్ టన్నులు; 2022-23 ఖరీఫ్‌లో 2,85,216 మెట్రిక్ టన్నులు, రబీలో 4,04,349 మెట్రిక్ టన్నులు, 2023-24 ఖరీఫ్‌లో 2,65,197 మెట్రిక్ టన్నులు, రబీలో 3,51,623 మెట్రిక్ టన్నులు, 2024-25 ఖరీఫ్‌లో 2,10,876 మెట్రిక్ టన్నులు, రబీలో 3,74,728 మెట్రిక్ టన్నులు; 2025-26 ఖరీఫ్‌లో 3,19,429 మెట్రిక్ టన్నులు, రబీలో 5,25,538 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

ఈ మొత్తం ధాన్యానికి సంబంధించి ఎంత మేరకు సీఎంఆర్ లక్ష్యాలు నిర్దేశించారు? ఇప్పటివరకు ఎంత పరిమాణంలో బియ్యం అప్పగించారు? ఇంకా ఎంత బకాయి ఉంది? నాణ్యత కారణాలతో ఎంత బియ్యాన్ని తిరస్కరించారు? తిరిగి తనిఖీల్లో ఎంత మేరకు ఆమోదించారు? గోదాముల్లో నిల్వలు, రవాణా, స్వీకరణ ప్రక్రియల్లో ఎన్ని అభ్యంతరాలు నమోదయ్యాయి? ఈ వివరాలను సీజన్ల వారీగా బహిర్గతం చేస్తేనే ఆరోపణలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## మిల్లర్లపై ఒత్తిడి, విచారణకు డిమాండ్..

సీఎంఆర్ బియ్యం అప్పగింతలో మిల్లర్లు అనేక ఆర్థిక, నిర్వహణపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో అనధికార వసూళ్ల ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నాణ్యత పరీక్షలు, బియ్యం స్వీకరణ, గోదాముల్లో నిల్వల నమోదు వంటి దశల్లో అధికారిక రుసుములకు మించి చెల్లింపులు జరుగుతున్నాయా? చెల్లింపులు చేయకపోతే బియ్యం స్వీకరణలో జాప్యం జరుగుతోందా? ఏవైనా తనిఖీలను లేదా నాణ్యత పరీక్షలను దుర్వినియోగం చేస్తున్నారా? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

ఈ ఆరోపణలను కేవలం మిల్లర్ల వాదనగా కొట్టి పారేయకుండా, సంబంధిత రికార్డులు, బియ్యం స్వీకరణ వివరాలు, తనిఖీ నివేదికలు, గోదాం ప్రవేశ రిజిస్టర్లు, సీసీటీవీ దృశ్యాలు, చెల్లింపుల ఆధారాలను పరిశీలించాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు నుంచి బియ్యం అప్పగింత వరకు ప్రతి దశలో ప్రజాధనం ముడిపడి ఉంటుంది. అందువల్ల సీఎంఆర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చూడటం అధికారుల బాధ్యత. వసూళ్ల ఆరోపణల్లో వాస్తవమెం? ఎవరెవరి పాత్ర ఉంది? మిల్లర్ల నుంచి అనధికారంగా డబ్బులు వసూలు చేస్తున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాలంటే ఉన్నతస్థాయి విచారణతో పాటు అవసరమైతే ఏసీబీ విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సీఎంఆర్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని మిల్లర్లు కోరుతున్నారు.

# ఆధునిక వ్యవసాయంతోనే అన్నదాత అభ్యున్నతి

మొదటి పేజీ తరువాయి

**కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త,**




ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆహార శుద్ధి, రైతులకు అవసరమైన సేవలను ఒకే వేదికపై అందించడం ద్వారా అన్నదాతల అభ్యున్నతి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి, వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ కడవేరు సురేంద్ర మోహన్ అన్నారు. ఆదివారం కట్టంగూర్ మండలంలోని ఐటిపాముల గ్రామం పంచాయతీ పరిధిలో గల గంగాదేవిగూడెంలోని కట్టంగూర్ ఎఫ్‌పీఓను సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయిల్‌పామ్ కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ప్రారంభించి, సంస్థలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. బయోచార్ తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. స్వచ్ఛ శక్తి బ్యాటరీ వ్యవస్థను ప్రారంభించారు. సహకార శాఖ, నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఎన్‌డీసీసీబీ) సహకారంతో పది మంది మహిళలకు బ్యాటరీ వాహనాలను పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాగు పనులు సులభతరమవు తాయని, పెట్టుబడి భారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కట్టంగూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) రాష్ట్రంలోని ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. రాష్ట్రంలో ఒక ఎఫ్‌పీఓను అత్యుత్తమ కేంద్రంగా (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) తీర్చిదిద్దే ఆలోచన ఉందని, భవిష్యత్తులో కట్టంగూర్ ఎఫ్‌పీఓను ఆ స్థాయికి తీసుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. కట్టంగూర్ సంస్థ అందిస్తున్న సేవలను అభినందించారు. ఆహార శుద్ధి, కస్టమ్ హైరింగ్ సేవలు ఇతర రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. రైతులకు అవసరమైన పురుగుమందులు, ఎరువులను తక్కువ ధరలకు అందించడం అభినందనీయమ న్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడం, యంత్ర సేవలను విస్తరించడం, ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంపొందించవచ్చున్నారు. జర్మనీకి చెందిన ప్రముఖ వ్యవసాయ సంస్థతో రఘు ఆధ్వర్యంలో కట్టంగూర్ ఎఫ్‌పీఓ సాంకేతిక ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో యాంత్రీకరణ, శాస్త్రీయ పద్ధతుల వినియోగం పెరిగితే రైతులు సమయాన్ని ఆదా చేసుకుని ఉత్పాదకతను మెరుగు పరుచు కోవచ్చని అధికారులు పేర్కొన్నారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా చిన్న, సన్నకారు రైతులకు కూడా ఖరీదైన యంత్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. బయోచార్ తయారీ, బ్యాటరీ వాహనాల వినియోగం, ఆహార శుద్ధి వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆల్టర్నేట్ వెట్ అండ్ డ్రై కల్తివేషన్ పద్ధతి ద్వారా 2,500 ఎకరాలలో సాగు చేస్తున్న విషయాన్ని పిండిప్రోలు వెంకట్ 14 మంది సిబ్బందితో కలిసి ప్రభుత్వ సెక్రటరీ కి వివరించారు. వారు తమ యంత్ర పరికరాలను కూడా ప్రదర్శించి, వారి చేతలమీదగా అభినందనలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, నల్లగొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, నాబార్డు నల్లగొండ డీజీఎం ఎం. వినయ్ కుమార్, కట్టంగూర్ ఎఫ్‌పీఓ చైర్మన్ చౌగోని సైదమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి టి. శేఖర్, జిల్లా సహకార అధికారి షాలిని, కట్టంగూర్ తహసీల్దార్ పుష్పలత, నల్లగొండ సహకార బ్యాంకు సీఈఓ ఆర్. శంకర్ రావు, కట్టంగూర్ ఎఫ్‌పీఓ మెంటర్, తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం అధ్యక్షుడు రావుల విద్యాసాగర్, పిండిప్రోలు వెంకట్, ఉద్యాన అధికారులు శ్వేత, ప్రవీణ్ కుమార్, మురళి, రిషిత, రవి నాయక్, నకిరేకల్ వ్యవసాయ డివిజన్ ఏడీఏ విజయేందర్ రెడ్డి, కట్టంగూర్ వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిబాబు, కార్బన్ మింట్ రైస్ 360 ఎండీ వెంకట్ రెడ్డి, స్వచ్ఛ శక్తి బ్యాటరీస్ ప్రతినిధి సుధాకర్, తపోవనం బయోచార్ ఎండీ హాసన్ చైతన్య, కట్టంగూర్ ఎఫ్‌పీఓ సీఈఓ జె. రమేష్, రైతులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-నేడు పోలీసు హెడ్‌క్వార్టర్స్ లో జరిగే మెగా రక్తదాన శిబిరం సక్సెస్ చేయాలి

-ఎస్ ఐ.హనుమాన్

**హుజూర్‌నగర్ క్రైమ్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ లో బాగంగా ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులు త్యాగాలను, సేవలను ప్రజలందరూ గుర్తుంచుకోవాలని హుజూర్‌నగర్ ఎస్ఐ.హనుమాన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శాంతి స్తూపం సమీపం లో ఏర్పాటు చేసిన పోలీసు కళాజాత ర్యాలీ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సూర్యాపేట పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఈనెల 26 న జరిగే మెగా రక్తదాన శిబిరం లో యువకులంతా పాల్గొని సక్సెస్ చేయాలని ఆయన కోరారు.ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ లో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆ ప్రయత్నంలో అమరులైన వీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘనంగా నివాళులర్పించడంతో పాటు, రక్తదానం ద్వారా ఆపదలో



రక్తదానం గురించి అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ హనుమాన్

ఉన్నవారి ప్రాణాలను కాపాడాలనే సదుద్దేశంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారన్నారు. పోలీసు కళాబృందం సభ్యులు తమ పాటల ద్వారా పోలీసు అమరవీరుల త్యాగాలను,వారి సేవలను ప్రజలకు వివరిస్తూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, పాపారావు, వెంకన్న, విజయ్, హోంగార్డు వెంకటేశ్వర్లు, పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం

## అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

- నిందితుడు అరెస్ట్

**మర్రిగూడ,అక్టోబర్25,ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో భర్త తన భార్యను దారుణంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది.అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో తన భార్యను దారుణంగా హత్య చేశాడు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివన్నగూడెం గ్రామానికి చెందిన సుంకరి రజిత అలియాస్ అనిత (35) పై ఆమె భర్త సుంకరి ఇంద్రయ్య కొంతకాలంగా అనుమానం పెంచుకున్నాడు.ఈ క్రమంలోనే శనివారం ఉదయం ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో,ఆగ్రహానికి లోనైన ఇంద్రయ్య భార్యను హతమార్చాడు.ఘటనపై సమాచారం అందుకున్న నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసులు వేగంగా



రంగంలోకి దిగారు. మర్రిగూడ ఎస్ఐ బి. రాంబాబు,వారి సిబ్బంది అత్యంత చాకచక్యంగా వ్యవహరించి,నిందితుడు సుంకరి ఇంద్రయ్యను అదే రోజు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.కేసును వేగంగా ఛేదించి,నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మర్రిగూడ ఎస్సై రాంబాబుతో పాటు సిబ్బంది ఝాన్సీ రాణి,కిరణ్,ప్రశాంత్,వహీద్, యాదయ్యలను నాంపల్లి సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# పాటల ప్రయాణంలో రాజేందర్ మరింత ఉన్నతికి ఎదగాలి

కళాకారులతోనే సమాజ చైతన్యం.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కవులు, కళాకారుల ద్వారానే సమాజ చైతన్యం సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పట్టణం లోని స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ధర్మపురి మండలం నేరెళ్లకు చెందిన ప్రముఖ జానపద గాయకుడు పలిగిరి రాజేందర్ తను కళారంగంలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పలిగిరి పాతికెళ్ళ కళా ప్రస్థానం పేరుతో కార్యక్రమం నిర్వహించగా వందల మంది కళాకారులూ, కళాభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఒక కళాకారుని ప్రస్థానంలో ఇంతమంది కళాకారుల అభిమానం సంపాదించుకోవడం, కళాకారులూ అందరు ఒక్క తాటిపైకి వచ్చి రాజేందర్ ను ఆశీర్వదించడం అభినందనీయం అన్నారు. కళాకారుల అట పాట ప్రజాప్రతినిధుల గెలుపులో సైతం ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. తెలంగాణ ఉద్యమం, సామాజిక ఉద్యమం, సామజిక చైతన్యం లో కళాకారుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. రాజేందర్ తో గత పదిహేనేళ్లుగా తనతో అనుబంధం ఉందని అయన ప్రతిభతోనే ఈ స్థాయికి ఎదగడం, దానివెనుక అయన కృషి , ఆటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డ అయన పట్టుదల అభినందనీయం అన్నారు. భవిష్యత్ లో పలిగిరి రాజేందర్ మరిన్ని విజయాలు సాధించాలని, మరింత ఉన్నతి, పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలో కళాకారుల పాత్ర అనిర్వచనీయం అని, మన సంస్కృతి, సంప్రదాయాలని, అంతరించిపోతున్నా కళలను భావి తరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు మరిన్ని జరగలిసిన అవసరం ఉందన్నారు. డిసీసీ అధ్యక్షులు గజేంగి నందయ్యా మాట్లాడుతూ పలిగిరి రాజేందర్ కళా రంగంలో మరింత



ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ రాజేందర్ తన శిష్యుడు అని, అయన ఇంత ఉన్నతికి ఎదిగి, ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించుకోవడ అభినందనీయమని అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన పలిగిరి రాజేందర్ మా ధర్మపురి నియోజకవర్గం, మండలం కు చెందిన వ్యక్తి కావడం మాకు గర్వకారణం అన్నారు. తన కళా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించి, మరింతగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడువాలా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కవులు, కళాకారులను ప్రోత్సహిస్తుదని గుర్తు చేశారు. జగిత్యాల జిల్లా జానపదం దేశ విదేశాల్లో సైతం మారుమ్రోగడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అన్నారు. ప్రముఖ గాయకుడు పలిగిరి రాజేందర్ తన కళా ప్రస్థానంలో 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం సాధారనా విషయం కాదన్నారు. ఆ కళమ్మ తల్లీ ఆశీస్సులతో కళారంగంలో పలిగిరి రాజేందర్ మరింత ఎదగాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పలిగిరి రాజేందర్ ను పలువురు కళాకారులూ, కళాభిమానులు, సినీ, జానపద కళాకారులూ, రాజేందర్ గురువులు, పుర ప్రముఖులు తదితరులు శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి, మెమొంటో లతో అభినందనలు తెలిపి ఆశీర్వాదాలు అందజేశారు. భవిష్యత్ లో తన కళా ప్రస్థానం మరింతగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కమిటీ సభ్యులు బోగే అశోక్,(తొలిపొద్దు)కండ్లే అంజి,గుంపుల రమేష్, కూనమల్ల సుమన్, భూక్యా గంగాధర్ నాయక్, నలువల రాము, అమ్మ మధు, చరణ్, అలుగునూరి ప్రదీప్ కుమార్, భోధనపు నటరాజ్, సీనియర్ గాయకులు రచయితలు, కలకారులు ఎస్వీ మల్లిక్ తేజ,గడ్డం రమేష్, ఓరుగంటి శేఖర్, అభి, పిఎల్ రెడ్డి, ఇస్లావత్ కమల్, మహిపాల్, సతీష్, సురేష్ నాయక్, మామిడి మోనిక, దీకొండ శిరీష, స్వరాజ్, సందీప్ రావు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**నిడమనూరు,ప్రభాతవార్త,అక్టోబర్ 25:**



మండలంలోని నర్సింహులగూడెం వద్ద సెప్టెంబర్ 8న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిడమనూరు మండలం పార్వతీపురం గ్రామానికి చెందిన మన్నేపల్లి ఆంజనేయులు ప్రమాదంలో గాయపడగా కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆంజనేయులు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు నిడమనూరు ఎస్సై డి. విజయ్ కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 8 న నరసింహుల గూడెం వద్ద కారు, బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో గాయపడిన ఆంజనేయులు కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరకు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## వేములవాడ రాజన్న సన్నిధిలో కోజాగరి పూర్ణిమ వ్రతం

**వేములవాడ ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి ప్రధాన ఆలయంలో ఆదివారం కోజాగరి పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిశీపూజ అనంతరం రాత్రి 10.05 గంటలకు ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంతంగా మహాలక్ష్మి పూజ, క్షీరచంద్ర పూజతో కూడిన కోజాగరి పూర్ణిమ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి అంతరంగిక ప్రాంగణంలో క్షీరచంద్ర దర్శన కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు.

## 27న వేములవాడలో మెగా రక్తదాన శిబిరం

**వేములవాడ ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల స్మారకార్థం ఈ నెల 27న వేములవాడలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎ. శ్రీనివాసులు, వేములవాడ టౌన్ సీఐ బి. వీరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. యువత, రక్తదాతలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని పోలీసులు కోరారు.

## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ..

**వేములవాడ ప్రభాతవార్త:**



దసరా, బతుకమ్మ సెలవుల ముగింపు, ఆదివారం సెలవు దినం కావడంతో వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు, గండాదీపం, చండీ హోమం, నిత్య కల్యాణం తదితర ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి, డీఈవో ప్రతాప నవీన్ కుమార్ క్యాలెన్లు, ప్రసాద వితరణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# ఓటర్ల చేర్పులో క్రియాశీలకంగా పని చేయండి

**త్రిపురారం, అక్టోబర్ 26. ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్,నల్గొండ, ఖమ్మం పట్టభ ద్రుల నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావంతులు, యువకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించే అర్హులైన పట్టభద్రుల ఓటర్ల చేర్పులో పార్టీ శ్రేణులు సమన్వయంతో బాధ్యతాయుతంగా, క్రియాశీలకంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి జానయ్య అన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయ వీర్ రెడ్డి ఆదేశాల మేరకు శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై స్పష్టమైన తమ వాణి వినిపించేందుకు పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ ప్రణాళిక బద్ధంగా ముందస్తు కార్యాచరణలో భాగంగా అర్హులైన పట్టభద్రుల ఓటర్ల చేర్పు పై క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని రూప్లతండా, వస్రాం తండా, మాటూరు, డొంకతండా, బడాయి గడ్డ గ్రామంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, పట్టభద్రులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన ఉద్యోగాల భర్తీ, టీపీపీఎస్సీ ద్వారా వివిధ శాఖల్లో ఉన్న ఉద్యోగాల ఖాళీ ల భర్తీ కొరకు



ఇటీవల ప్రకటించిన నోటిఫికేషన్లు, భ ర్తీ ప్రక్రియలపై వారికి అవగాహన కల్పించి నవంబర్ 6లోగా 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ తత్సమాన విద్యార్హతలు గల పట్టభద్రులందరూ ఫారం 18 ద్వారా ఓటర్లు గా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. అందుకొరకు పార్టీ ప్రత్యేక కార్యాచరణతో ఇంటింటికి తిరిగి క్షేత్రస్థాయిలో పట్టభద్రుడు గుర్తించి ఓటర్లుగా చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ అనుముల శ్రీనివాసరెడ్డి, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, అనంతరెడ్డి ధ న్ సింగ్, కసిరెడ్డి నరేష్, సర్పంచులు ధా నా వత్ వెంకట్రాం నాయక్, సైదా నాయక్, అవి రెండ్ల వీరయ్య,నంద్యాల రంగారెడ్డి, మధు నాయక్, రవి నాయక్ బాలకృష్ణ,శ్యాంసుందర్ రెడ్డి, మంగ్తా నాయక్, పాండు నాయక్, కిషన్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మన్నెం రంజిత్ యాదవ్

**హాలియా ప్రభాతవార్త అక్టోబర్ 25:**



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గురజాల సైదులు ఇటీవల మరణించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సైదులు చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో చెగొండి కృష్ణ, ఉప సర్పంచ్ గురజాల మారయ్య, వార్డు సభ్యుడు ఇరిగి ప్రభాకర్, మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, చింతచర్ల మహేష్, గాలిమెట్టి గోవర్ధన్, నామ రాంబాబు, పగిడిమర్రి ప్రశాంత్, కొమ్ము కొండల్, గురజాల వంశీ, పోలె కోటేష్, గురజాల సాగర్, గురజాల మహేష్, గురజాల నరేష్, దుబ్బ వినోద్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు తదితరులున్నారు.

## ఆయిల్‌ఫామ్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

**వర్ధన్నపేట/అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



ఆయిల్‌ఫామ్ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మండల ఆయిల్‌ఫామ్ కమిటీ అధ్యక్షుడు తక్కళ్లపెల్లి సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం వర్ధన్నపేట, టీకే తండా, కొనాపురం గ్రామాల్లో రైతులకు చెందిన 31 ఎకరాల ఆయిల్‌ఫామ్ తోటలను కమిటీ సభ్యులు సందర్శించారు. చెట్ల పెరుగుదల, తోటల నిర్వహణ, ఎల్‌నినో ప్రభావంపై రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులు డ్రిప్ సిస్టమ్, నిచ్చెనల సబ్సిడీ, విద్యుత్ స్తంభాల తొలగింపు, ఉచిత సోలార్ సిస్టమ్‌ల ఏర్పాటు తదితర సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గుజ్జ గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి, బోయినపల్లి దేవేందర్‌రావు, సభ్యులు రాజు, మునుకుంట్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాలీ యూనియన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

**వరంగల్ సిటీ అక్టోబర్ 25 ప్రభాతవార్త:**



లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ 10వ వార్షికోత్సవాన్ని అధ్యక్షులు ఆకుతోట రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ పదవ వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. యూనియన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న అధ్యక్షులు ఆకుతోట రాజుకు,కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండటమే కాకుండా, ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలబడడం సంతోషం అన్నారు. అలాగే ఈ ఏడాది సభ్యులకు మూడు గ్రాముల బంగారు నాణేలు అందించడం అభినందనీయమని, వచ్చే ఏడాది ప్రతి సభ్యునికి తులం బంగారం అందించే స్థాయికి సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఆటో ట్రాలీ డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక ఆటో అడ్డా స్థలం, కార్మికులకు బీమా సదుపాయాలు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 28న అన్ని పాఠశాలల్లో ఈ-వేస్ట్‌పై అవగాహన

**– ఈ వ్యర్థాల సేకరణ, బాధ్యతాయుత నిర్వహణపై ప్రత్యకప్రచారం**

**పభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పర్యావరణ పరిరక్షణ,ఎలక్ట్రానిక్ వ్యర్థాల సురక్షిత నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఈనెల 28న జనగామ జిల్లాలోని అన్నిప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ-వేస్ట్ సేకరణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో "ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్ – ప్రత్యేక ప్రచార కార్యక్రమం"లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతీపాఠశాలలోఈ-వేస్ట్ సమన్వయ ఉపాధ్యాయుడిని నియమించి,నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు,కీబోర్డులు,ఛార్జర్లు, కేబుళ్లు తదితర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. మండలాల వారీగా సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేసి,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అధీకృత సంస్థకు వ్యర్థాలను అప్పగించాలన్నారు. ఈప్రక్రియలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్య మివ్వాలని, పరికరాల్లోని గోప్యసమాచారాన్ని సురక్షితంగా తొలగించాలని స్పష్టంచేశారు. కార్యక్రమ వివరాలు,ఫొటోలు, వ్యర్థాల అప్పగింత నివేదికలను నిర్దేశించిన గడువులోగా సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.

# నాగార్జునసాగర్ వార్త

## మండల ఉపసర్పంచుల ఫోరం ఏకగ్రీవ ఎన్నిక

**త్రిపురారం,అక్టోబర్ 26. ప్రభాతవార్త:**



త్రిపురారం మండల ఉపసర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గాదె రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానికంగా నిర్వహించిన మండలంలోని 32 మంది గ్రామపంచాయతీల ఉప సర్పంచ్ ల సమావేశం లో మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మంగ్తా నాయక్( రూప్ల తండా), ప్రధాన కార్యదర్శిగా కలకొండ శేఖర్ (బొర్రాయిపాలెం), ఉపాధ్యక్షులుగా షేక్ సైదాబీ (అప్పలమ్మ గూడెం), కార్యదర్శిగా గుడిపాటి వల్లయ్య (అల్వాలపాడు) లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీ క్‌తో ఆయన మాట్లాడుతూ ఉపసర్పంచ్ ల సమస్య ల పరిష్కారం తో పాటు గ్రామాల సమాగ్రాభివృద్ధికి సర్పంచ్ లు,పాలకవర్గాల తో కల్సి సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు కలకొండ వెంకటేశ్వర్లు, పానుగోతు సర్దార్ నాయక్, వినోద్ నాయక్, నాగునాయక్,స్వామి నాయక్, రాంసింగ్, విజయ్ నాయక్ తదితరులున్నారు.

## జిల్లా గ్రామ పాలన అధికారుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ నజీర్

**నిడమనూరు, ప్రభాతవార్త,అక్టోబర్ 25:**



గ్రామపాలన అధికారుల(జిపిఓ) నల్లగొండ వార్షికోత్సవ సభలో ఆదివారం నిడమనూరు రెవెన్యూ కార్యాలయానికి చెందిన తుమ్మడం గ్రామానికి చెందిన (జిపిఓ) గ్రామపాలన అధికారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ నజీర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన నియామ కానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయన నియామకానికి సహకరించిన గ్రామపాలన అధికారులు (జిపిఓ) తోటి స్నేహితులు,ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

## ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత

**12 రోజుల్లో మొత్తం 6 టిఎంసిల నీటి విడుదల**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త,అక్టోబర్ 25:**



నాగార్జున సాగర్ ఎడమ కాలువకు అధికారులు ఆదివారం నీటిని విడుదలను నిలిపివేశారు. భూగర్భజలాలు అడుగంటిపోయి మోటార్లు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో, ఆయకట్టు పరిధిలోని సాగు, తాగునీటి అవసరాల నిమిత్తం ఎన్ఎస్పీ అధికారులు గత 12వ తేదీన ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. మొత్తం 12 రోజుల పాటు 6 టిఎంసి ల నీటిని విడుదల చేశామని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ పాత కమిటీలకు రాంరాం..కొత్త కమిటీలకు శ్రీకారం

-మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ కమిటీలు రద్దు

**మర్రిగూడ,అక్టోబర్25,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కమిటీల పదవీకాలం పూర్తికావడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచనలు, పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రస్తుత గ్రామ శాఖ కమిటీలను రద్దు చేయడం జరిగిందని కాంగ్రెస్ మండల నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్నం కైలాష్ నేత మార్గదర్శకత్వంలో,మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ ఈ నిర్ణయం తీసుకున్నారు.పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా



తీసుకెళ్లడం,నిబద్ధతతో పనిచేసే నాయకులు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లక్ష్యంగా నూతన గ్రామ శాఖ కమిటీలను త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు అనుగుణంగా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# డిండి ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటి కేటాయింపు నిర్ణయం హర్షణీయం

- ఎంపి డీకే అరుణ డిండి ప్రాజెక్టును రద్దు చేయాలనే వ్యాఖ్యలు సరికాదు.
- పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించేందుకు ఎంపీ డీకే అరుణ కృషి చేయాలి.
- నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.
- కృష్ణా బేసిన్‌లో పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి.
- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**నల్గొండ టౌన్ అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, కృష్ణా జలాల వినియోగం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ..డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 0.6 టీఎంసీల నీటిని కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షించదగిన పరిణామమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందడుగు పడిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుపై మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికావని అభిప్రాయపడ్డారు.డిండి ప్రాజెక్టును రద్దు చేయాలని మాట్లాడటం సమంజసం కాదన్నారు. జాతీయ పార్టీలో కీలక నాయకురాలిగా, బీజేపీ ఎంపీగా ఉన్న ఆమె ప్రాంతాల మధ్య విభేదాలకు బదులుగా సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా సాధించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూరి,పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు.డీకే అరుణ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాలని ఆయన చెప్పారు. డిండి ఎత్తిపోతల పథకం కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, దశాబ్దాలుగా ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్న దేవరకొండ, మునుగోడు ప్రాంతాల ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను పరిగణనలోకి తీసుకొని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సురక్షితమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించారని పేర్కొన్నారు.నీటి వనరులను ప్రాంతాల వారీగా విభజించి వివాదాలు సృష్టించడం మంచిది కాదన్నారు. ఏ జిల్లా నీరు ఆ జిల్లాలోనే వినియోగించుకోవాలనే వాదన సరైనది కాదని, అదే విధానాన్ని ఇతర రాష్ట్రాలు అనుసరిస్తే కర్ణాటక నుంచి తెలంగాణకు చుక్క నీరు కూడా రాదని వ్యాఖ్యానించారు. ఏఎంఆర్పీ ద్వారా హైదరాబాద్ నగరానికి 30 టీఎంసీల నీటిని అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.నీటి వినియోగంలో ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా సమగ్ర రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిపాదిత సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం ఉండగా,7.78 లక్షల ఎకరాల ఆయకట్టుకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం, డిండి, దేవాదుల వంటి ప్రాజెక్టుల ద్వారా 7.58 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, ఆయా ప్రాజెక్టుల పనులు పూర్తిస్థాయిలో పూర్తి కాలేదని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో కృష్ణా బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఖర్చు చేసిన నిధుల్లో సగం మొత్తాన్ని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు కేటాయించి ఉంటే అనేక ప్రాజెక్టులు పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు ప్రత్యేకమైన ఆయకట్టు లేదని, టన్నెల్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా లిఫ్ట్ ద్వారా నీటిని అందించాలనే ప్రతిపాదన ఉన్నట్లు వివరించారు. ప్రజలకు వీలైనంత త్వరగా సాగునీరు అందించేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ఉమ్మడి




మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే ప్రతిపాదనలు ఉండగా 8.50 లక్షల ఎకరాలకు సంబంధించిన సాగునీటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.పాలమూరు ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగిన వలసలను నివారించాలంటే రైతాంగానికి సాగునీరు అందించడం అత్యంత అవసరమన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలు నీటి కోసం పరస్పరం వివాదాలు పెట్టుకోవడం వల్ల రెండు ప్రాంతాలకూ నష్టం జరుగుతుందన్నారు. ఇరు జిల్లాల రైతాంగానికి న్యాయం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు.రాష్ట్రాల మధ్య జలవనరులకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం జరుపుతున్న చర్చలు సఫలమై రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలమైన ఫలితాలు రావాలని ఆకాంక్షించారు.సాగునీటి ప్రాజెక్టుల పురోగతి కోసం నిరంతరం కృషి చేసిన సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులతో పాటు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులను అభినందించారు. ప్రజల ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల వల్ల నీటి లభ్యతపై ఏర్పడే పరిస్థితులను సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాజకీయాలకు, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు.

# సమాజ అభివృద్దే సంఘ్ లక్ష్యం

**పరకాల ,అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

దేశంలోని సమాజ అభివృద్ధే సంఘ్ లక్ష్యమని, ఈ లక్ష్యం కోసం సంఘం 100 ఏళ్లుగా కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ పరకాల ఖండ్ సంఘచాలక్, కార్యవాహలు సాదు సర్వేశం, కొడకండ్ల శ్రీకాంత్ తెలిపారు. పరకాలలోని శివాజీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.పరకాల పట్టణంలోని రాధిక ఆయుర్వేద వైద్యశాల వైద్యులు డా. రాకేష్ ఆధ్వర్యంలో వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప వరం ఆయుర్వేదమని, దేశ మూల వైద్యమైన ఆయుర్వేదాన్ని అందరూ ఆదరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కొడకండ్ల శ్రీకాంత్ మాట్లాడుతూహిందువులను చైతన్య పరిచి, శక్తివంతం చేయడం, సాంస్కృతిక పునరుజ్జీవనం చేయడానికి గడిచిన వందేళ్లుగా ఆర్ ఎస్ ఎస్ దేశంలో పనిచేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా. విద్యాసాగర్, సంఘ స్వయంసేవకులు చంద్రమోహన్, రఘునందన్, రాకేష్, గురు ప్రసాద్, రామన్న, రాజభద్రయ్య తదితరులు, 30 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త



# మండలంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

**నార్కెట్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం మానసపుత్రిక ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సికింద్రాబాద్‌కు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నార్కెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మండలంలోని పలు గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన వారికి మందులు శాస్త్ర చికిత్సలు కంటి అద్దాలను వైద్యులు సూచించారు. కార్యక్రమంలో భాగంగా కంటి అద్దాలు అవసరమైన లబ్ధిదారులకు నేడు వాటిని ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరుకానున్నారు. మండలంలోని ఏడు గ్రామాల్లో నిర్ణీత సమయాల్లో కంటి అద్దాలను పంపిణీ చేయనున్నారు. గ్రామాల వారీగా కార్యక్రమ వివరాలుచెరువుగట్టు: ఉదయం 8:30 గంటలకు,నెమ్మాని ఉదయం 9:00 గంటలకు,జువ్విగూడెం ఉదయం 9:30 గంటలకు,తొండలవాయిఉదయం 10:00 గంటలకు,తుమ్మలగూడెం ఉదయం 10:30 గంటలకు,అక్కేనపల్లి ఉదయం 11:00 గంటలకు,అమ్మనబోలు ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నార్కెట్‌పల్లి మండలంలోని ముఖ్య నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు నిర్ణీత సమయాలకు హాజరుకావాలని నార్కెట్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.

# పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నార్కెట్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నార్కెట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు,విద్యుత్ వైర్లను మార్చే పనులు చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ పనుల నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నార్కెట్‌పల్లి పట్టణంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ మేరకు నార్కెట్‌పల్లి టీజీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ ఏఈ కె. చంద్రశేఖరరావు ప్రకటన విడుదల చేశారు.

# ముదిరాజ్‌లను బీసీ(ఏ)లో చేర్చే ప్రకటనను వెనక్కి తీసుకోవాలి

- బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నేరెళ్ల విజయ్ కుమార్

**పరకాల అక్టోబర్ 25 (ప్రభాతవార్త):**

ముదిరాజ్ కులస్తులను బీసీ(ఏ)లోకి మార్చే ప్రకటనను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నేరెళ్ల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.బీసీ(ఏ)లో ఉన్న 57 కులాల్లో అధిక శాతం చేతివృత్తులపై ఆధారపడి జీవించే కులాలే ఉన్నాయని తెలిపారు. ఇప్పుడిప్పుడే తమ పిల్లలు డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత విద్యనుఅభ్యసించి ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదుగుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ముదిరాజ్ కులస్తులను బీసీ(ఏ)లో చేరిస్తే తమ కులాల పిల్లల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులస్తులను బీసీ (ఏ) లో చేర్చే నిర్ణయాన్ని తాము అంగీకరించబోమనిస్పష్టం చేశారు. ప్రభుత్వం చర్చలు జరిపి ముదిరాజ్ లకు ఇప్పటికే కేటాయించిన 7 శాతం రిజర్వేషన్లకు అదనంగా మరో 7 శాతం కలిపి మొత్తం 14 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఆమోదిస్తామని తెలిపారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రానున్న రోజుల్లో తమ పిల్లల ఉద్యోగ, రాజకీయ భవిష్యత్తుకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ముదిరాజ్‌లకు అదనపు రిజర్వేషన్లు కల్పించాలనుకుంటే బీసీఏకు వేరుగా ప్రత్యేక కేటగిరీ ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో ఇలాంటి ప్రయత్నాలను న్యాయస్థానాలు కొట్టివేసిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అమలు సాధ్యం కాని హామీలతో బీసీ కులాల మధ్య విభేదాలు సృష్టించవద్దని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రకటనను వెనక్కి తీసుకోకపోతే 57 ఉపకులాల సంఘాల ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఐదున్నర దశాబ్దాలైనా... చెక్కుచెదరని స్నేహబంధం

## 1971-72 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 12 మంది మృతి చెందిన మిత్రులకు నివాళి

## చిన్ననాటి జ్ఞాపకాలతో సందడి



**చిట్యాల రూరల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

చదువుకున్న రోజులు వేరు.. జీవన ప్రయాణాలు వేరు.. అయినా ఐదున్నర దశాబ్దాలైనా చెక్కుచెదరని స్నేహబంధం వారిని ఒక్కచోట చేర్చింది. సుమారు 55 ఏళ్ల క్రితం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1971-72 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకుని విడిపోయిన స్నేహితులంతా ఆదివారం అదే పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మళ్లీ కలుసుకున్నారు. ఇన్నేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు చూసుకోవడంతో ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ఈ బ్యాచ్‌లో మొత్తం 40 మంది విద్యార్థులు ఉండగా, వారిలో 12 మంది మృతి చెందారు. ఈ సందర్భంగా మృతి చెందిన మిత్రుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల పాటు మోనం పాటించి నివాళులర్పించారు. మిగిలిన పూర్వ విద్యార్థుల్లో 24 మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ తమ పాఠశాలకు చేరుకున్న వారు పాత తరగతి గదులను సందర్శించి, చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి పనులను గుర్తుచేసుకున్నారు. అప్పటి అనుభవాలను నెమరు వేసుకుంటూ నవ్వులు పంచుకున్నారు. ప్రస్తుతం తాము ఎక్కడ స్థిరపడ్డాం, కుటుంబాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు ఎలా సాగుతున్నాయనే విషయాలను పరస్పరం పంచుకున్నారు. ఐదున్నర దశాబ్దాల తర్వాత కలుసుకోవడం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు ఇందిర, నిర్మల, మద్దెల మల్లయ్య, బొంతల అంజిరెడ్డి, ఉప్పరబోయిన స్వామి, ప్రతాప్, పెంటయ్య, పాండరి, రామలింగయ్య, రామచంద్రయ్య, సుధాకర్, శంకరయ్య, యాదగిరి, నారాయణ, బ్రహ్మచారి, పోతులూరు, నాగరాజుశర్మ, ఫరీద్, బిక్షమాచారి, రంగయ్య, మల్లారెడ్డి, ఈశ్వరయ్య, నరసింహారెడ్డి, యాదయ్య, కృపాసాగర్ రెడ్డి, నరేందర్, గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్రమోహన్ కు కట్టంగూర్ లో ఘనస్వాగతం



**కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కడవేరు సురేంద్ర మోహన్ మండల పరిధిలోని ఐటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవిగూడెంలో కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు అందుతున్న వివిధ రకాల సేవలను, పనితీరును పరిశీలించేందుకు వెళ్తున్న వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కడవేరు సురేంద్ర మోహన్ కు కట్టంగూర్ లో స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కట్టంగూర్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు నల్ల పాండరితో పాటు పలువురు నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండలంలో వ్యవసాయ రంగాభివృద్ధికి, రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, సేవలందించే దిశగా జరుగుతున్న కృషిని ఈ సందర్భంగా విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరితో పాటు మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండు రాంబాబు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, గోశిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్నగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, ముశం లావణ్య ఉమేష్, కానుగు శ్రీను, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్ కుమార్, కొంపెల్లి శ్రీకాంత్ గౌడ్, కోలా భోలేషావలీ బాబా, మద్దెల గణేష్ గౌడ్, పారిశ్రామికవేత్త గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల సమీపంలో రెడీమిక్స్ ప్లాంట్ వద్దు

## ప్లాంట్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలి

## ప్రజారోగ్యానికి, వాహనదారుల భద్రతపై ఆందోళన

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**చిట్యాల రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

జనావాసాలకు సమీపంలో రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, వాహనదారుల భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో ప్లాంట్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారి పక్కన చేపడుతున్న రెడీమిక్స్ ప్లాంట్ (ఆర్ఎంసీ) నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నివాసాలు, గ్రామానికి సంబంధించిన కీలక ప్రదేశాల సమీపంలో ఇలాంటి ప్లాంట్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె ప్రకృతి వనం, ఆలయం, ఇళ్ల స్థలాలు, వాణిజ్య సముదాయాలకు అతి సమీపంలో ప్లాంట్ నిర్మాణం చేపట్టడం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్లాంట్ కార్యకలాపాల వల్ల దుమ్ము, ధూళి విస్తరించడంతోపాటు వాయు, శబ్ద కాలుష్యం పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల పరిసర ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారిపై కాలుష్య ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిని ఆనుకుని ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల భారీ వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతోపాటు రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల అభ్యంతరాలను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణ పనులు చేపట్టడం సరికాదని అన్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిసరాల పరిరక్షణ, రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు వెంటనే స్పందించి ప్లాంట్ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇటువంటి నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, మండల కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, బొంతల రామకృష్ణారెడ్డి, కోయగూర నర్సింహ, జినుకుల ప్రభాకర్, నాతి శ్రీనివాస్, పైళ్ల రఘుమారెడ్డి, బైకాని నరసింహ, చిర్రగోని సురేష్, సూర్యప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అరూరి రవి, మంకాల కుమార్, ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, లోడె చిరంజీవి, ఎస్కే జహంగీర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడిగె రవీందర్, బుస్సు భిక్షపతి, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, పంది మణికంఠ, వరికుప్పల రవి, సంగప్ప, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా సుదర్శన హోమం

**నార్కెట్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

నార్కెట్‌పల్లి పట్టణం లోని శ్రీ జాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా ఉదయం 10:30 గంటలకు సుదర్శన హోమం నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలనిఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్ కోరారు. హోమానికి పట్టణానికి చెందిన పలువురు దాతలు వివిధ రూపాలలో విరాళాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడానికి సహకరిస్తున్నారని వారు తెలిపారు. హోమంలో పాల్గొనాలనుకునే భక్తులు ముందుగా కమిటీ సభ్యులకు 8978919500, 9949034526 చరవాణిపై సమాచారం ఇవ్వాలని సూచించారు.




# ఉప్పలమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



కట్టంగూర్ మండలానికి చెందిన పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ వ్యవసాయ పొలం వద్ద నిర్వహించిన ఉప్పలమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, రైతులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈకార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డే సైదిరెడ్డిలతో పాటు మాజీ ఎంపీటీసీలు బీరెల్లి రాజ్యలక్ష్మి ప్రసాద్, మంగదుడ్ల వెంకన్న, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచులు వడ్డే సైదిరెడ్డి, పనస సైదులు గౌడ్, నాయకులు నకిరెకంటి నరసింహ గౌడ్, నల్లమాద సైదులు, అంతటి శ్రీనివాస్ గౌడ్, చౌగోని జనార్దన్ గౌడ్, కళ్ళెం నాగేశ్వర రావు, నోముల వెంకటేశ్వర్లు, రాచకొండ యాదయ్యగౌడ్, అంతటి నాగేష్, ఐతగోని సైదులుగౌడ్, జిల్లా యాదయ్య తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# యాదయ్య గౌడ్‌ను పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి

**కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, ప్రస్తుతం స్వగృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, స్థానిక ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్‌లతో కలిసి ఆదివారం వారిని పరామర్శించారు. వారి నివాసానికి చేరుకున్న నాయకులు యాదయ్యగౌడ్ ఆరోగ్య పరిస్థితిని, గాయాల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరితోపాటు మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రాంబాబు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, గోశిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్నగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులు గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, ముశం లావణ్య ఉమేష్, కానుగు శ్రీను, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా, మద్దెల గణేష్‌గౌడ్ పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగదీష్‌రెడ్డి ప్రెస్‌మీట్ ఆయనకే సెల్ఫ్ గోల్

- విద్యుత్ రంగంలో గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే యత్నం
- యాదాద్రి ప్లాంట్, విద్యుత్ కొనుగోళ్లపై సమాధానం చెప్పాలి
- ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్,ప్రభాతవార్త,అక్టోబర్ 25:**



మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి నిర్వహించిన ప్రెస్‌మీట్ ఆయనకే సెల్ఫ్ గోల్‌గా మారిందని, తన హయాంలో తెలంగాణ సమాజానికి జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. ఆదివారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ..విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో సింగరేణిపై ఏనాడైనా సమీక్ష నిర్వహిం చారా అని జగదీష్‌రెడ్డిని ప్రశ్నించారు. విద్యుత్ రంగం పై అవగాహన, పనితీరులో పట్టు లేని అసమర్ధ మంత్రిగా వ్యవహరించారని ఆరోపించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం విదేశీ బొగ్గు దిగుమతుల ఒప్పందం చేసుకున్నది నిజం కాదా? ప్రతిమా గ్రూపునకు 40 ఏళ్లకు పైగా కాంట్రాక్టు ఇచ్చిన విషయం వాస్తవం కాదా? మార్కెట్‌లో తక్కువ ధరకు విద్యుత్ లభించే అవకాశాలున్నప్పటికీ ఛత్తీస్‌గఢ్ నుంచి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేశారా లేదా? అని ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వీరేశం తెలిపారు. ఇందుకోసం అవసరమైన విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నామని, ప్రస్తుతం 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా పర్యవేక్షించేందుకు ఆరుగురు ఐఏఎస్ అధికారులను నియమించామని,భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నామని వివరించారు. శివన్నగూడెం ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలే దో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన స్థానాలెన్ని అని నిలదీశారు.ఎంపీ, పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించేందుకు, విద్యుత్ అవసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. మూసీ ప్రాజెక్టు ద్వారా 30 వేల ఎకరాలకు సాగునీరు అంది స్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంట్ అంటేనే కాంగ్రెస్ అని వ్యాఖ్యానిస్తూ, విద్యుత్ రంగంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు వాస్తవాలను కప్పిపుచ్చలేవన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, జగదీష్ రెడ్డిలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమంలో 1,200 మంది చేసిన బలిదానాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన సైనిక అనుభవంతో సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు తీర్పు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలి

- సేంద్రియ సాగు పద్ధతులను ప్రోత్సహించాలి
- నకిరేకల్ రైతు ప్రభాకర్ పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**నకిరేకల్, ప్రభాతవార్త. అక్టోబరు 25:**



రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ అనిల్‌కుమార్ సూచించారు. సేంద్రియ సాగుతో ఆరోగ్యకరమైన ఆహార ధాన్యాలను పండించడంతోపాటు భావితరాలకు మేలు చేయవచ్చని పేర్కొన్నారు. నకిరేకల్‌కు చెందిన రైతు సిలివేరు ప్రభాకర్ సాగు చేస్తున్న వరి పంటను ఆయన శాస్త్రవేత్తల బృందంతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభాకర్ కేఎన్‌ఎం 1638 వరి రకాన్ని ఎలాంటి పురుగు మందులు, కలుపు మందులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నారని, జిప్సం, నూకలు, కంకర పొడి, అల్లం-వెల్లుల్లి, పచ్చిమిర్చి, గోధుమలు, వడ్ల మొలకల ద్రావణాలతోపాటు లోపలి మట్టి, పైమట్టి ద్రావణం, మట్టి ఆముదం ద్రావణం, కుంకుడుకాయ రసం వంటి పద్ధతులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. పద్మశ్రీ చింతల వెంకట్‌రెడ్డి అనుసరిస్తున్న సేంద్రియ సాగు పద్ధతుల్లో వరి పండిస్తున్న ప్రభాకర్‌ను అభినందించారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు భావితరాలకు నాణ్యమైన ఆహార ధాన్యాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త వి.శ్రీధర్, డాక్టర్ నళిని, హిమబిందు, మండల వ్యవసాయ అధికారి ఎం.డి.జానీమియా, వ్యవసాయ విస్తరణ అధికారులు, మాజీ ఎంపీటీసీ ఇమ్మడిపాక లక్ష్మీ వెంకన్న, గుండ్లపల్లి లక్ష్మణరావు, గుండ్లపల్లి శ్రావణ్‌కుమార్, నర్సింగ్ వెంకటేశం, పుట్ట వెంకన్న, జిల్లా జానయ్య, ఆయినాల శ్రీను, పంది రాములు, రైతులు పాల్గొన్నారు.

# పెటిక కుల సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**





పట్టణంలోని ఈదులగూడ కాలనీలో నూతనంగా నిర్మించిన పెటిక కుల సంఘం భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుల సంఘాల భవనాలు ఆయా సామాజిక వర్గాల ఐక్యతకు, అభివృద్ధికి, పరస్పర సహకారానికి వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి, యువతకు మార్గదర్శకత్వం అందించడానికి దాతల సహకారం వెలకట్టలేని దన్నారు. భవిష్యత్లో మరింత అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,స్థలదాత పోకల ప్రభాకర్ పద్మ,డిఎస్పి మైనం మట్టయ్య,కౌన్సిలర్ పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, పెటిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, కులసంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త



## ఘనంగా
# బుచ్చాల వెంకన్న గౌడ్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పీటిసి మాద యాదగిరి

**కట్టంగూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చాల వెంకన్న గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టంగూర్ మాజీ జెడ్పీటిసి మాద యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై బుచ్చాల వెంకన్నగౌడ్ కు మిఠాయిలు తినిపించి కేక్ కట్ చేయించారు. అనంతరం స్థానికులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకన్నగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కట్టంగూర్ మాజీ జెడ్పీటిసి మాద యాదగిరితో పాటు మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుండు రాంబాబుగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహా గౌడ్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్, ముశం లావణ్య ఉమేష్, కానుగు శ్రీను, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, యర్కల శశిధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్ కుమార్, కోలా భోలేషావలీ బాబా, మద్దెల గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

# యుటిఎఫ్ తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

మిర్యాలగూడ యుటిఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా జయరాజు, రజియా

**మిర్యాలగూడ ,అక్టోబర్ 25, ప్రభాతవార్త:**





తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) మిర్యాలగూడ పట్టణ శాఖ, మహాసభ టీచర్స్ భవన్ మిర్యాలగూడ లో ఆది వారం జరిగింది. నల్గొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం యుటిఎఫ్ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని బకాల్ వాడి హైస్కూల్ చెందిన కోడిరెక్క జయరాజు మిర్యాలగూడ పట్టణ యూటీఎఫ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. యుపిఎస్ గాంధీ పార్క్ పాఠశాల చెందిన ఎస్జీటీ ఎస్.కె రజియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిహెచ్. శ్రీనివాసచారి (నందిపాడు హైస్కూల్) ఎన్. స్వప్న (గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల గర్ల్స్ అవంతిపురం), కోశాధికారి గా, శీలం మధు లింగేశ్వర్, యుపిఎస్ గాంధీ పార్క్, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్. కన్వీనర్ గా డి. దాశివ (బకాల్ వాడి హైస్కూల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాసరెడ్డి, ఆడోతు చిన్న వెంకన్న, వేదశ్రీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు ఉపాధ్యాయులు, సంఘం నాయకులు అభినందించారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా : కౌన్సిలర్ షబానా అయూబ్

**వార్డు సభ నిర్వహణ.. సహపంక్తి భోజనం**

**మిర్యాలగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

మిర్యాలగూడ పట్టణంలోని 43 వ వార్డులో సమస్యలు తెలుసుకునేందుకు కౌన్సిలర్ షబానా అయూబ్ ఆధ్వర్యంలో ఆదివారం వార్డు సభ నిర్వహించారు. మహిళలు, యువకులు, పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యలను వివరించి సమస్యలను నమోదు చేసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే బిఎల్ఆర్ అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి వివరించి ఎలినినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదం గురించి వార్డు ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం వార్డు ప్రజలకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. వార్డు ప్రజలతో మమేకమై మీ సమస్యల పరిష్కారం కోసం మేమున్నామంటూ భరోసా కల్పించారు. సమస్యలు తెలుసుకునేందుకు ఇలాంటి వార్డు సభలు ఇప్పటివరకు ఎవరు నిర్వహించలేదని మీరు నిర్వహించి మా సమస్యలుతెలుసుకోవడం అభినందనీయమని కౌన్సిలర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు వాసా శివ, చిలుక విజయ్, మన్సూర్ భాయ్, ఫక్రోద్దీన్, అజీమ్, ప్రదీప్, మోహన్, ఆలీఖాన్, బాలరాజు, షబానా, జమిలా, రజియా, రహిమా, సైదమ్మ, పద్మ, శంషాద్, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు లేక ఎండిపోతున్న పంటలు

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



పంటలకు సరైన విద్యుత్ సరఫరా లేక ఎండిపోతున్నాయని బిఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి అన్నారు. ఆదివారం మండలంలోని గురిజాల గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బావుల కింద ఎండిపోతున్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ గురిజాల లో చాలా మంది రైతులు వరి మరియు ఇతర పంటలు సాగు చేశారని నీళ్ల లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వము స్పందించి ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారుల ద్వారా సర్వే చేయించి నష్టపరిహారం రైతులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నరసింగం, మాజీ ఎంపిటీసీ లు గడ్డం కొమురయ్య, బండారి రమేష్, బండారి చిన్న వెంకటేశ్వర్లు, మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు, మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు మంచిక దేవేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, కొమ్మ రవి, యశోద నర్సింగం, ఆరె సుధాకర్, శ్రీరామోజు మదుకర చారి, పుంజాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల నూతన వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

పట్టణంలో నూతనంగా నిర్మించిన గిరిజన బాలికల వసతి గృహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా గదులు సరిపోకపోవడాన్ని గుర్తించి, వారి సౌకర్యార్థం రూ.2 కోట్ల వ్యయంతో నూతన వసతి గృహాన్ని నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుతం గిరిజన బాలికల వసతి గృహంలో సుమారు 300 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి సరిపడా వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నూతన భవనాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ వసతి గృహం అందుబాటులోకి రావడంతో విద్యార్థినులకు మెరుగైన వసతి సౌకర్యాలు లభిస్తాయని, వారు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు సంబంధిత అధికారులు, గిరిజనులు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్ - రంగారెడ్డి-హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో, డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు చేసుకోవడానికి 2026 నవంబర్ 6 చివరి తేదీ అని పేర్కొంటూ, అర్హులైన గ్రాడ్యుయేట్లు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యావంతుల ఓటు ఎంతో విలువైనది. నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అనే నిర్లక్షయ ధోరణిని విడనాడాలి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకూ ప్రాధాన్యత ఉంటుంది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు తమ పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్లను చైతన్యపరిచి, ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బగ్గి రాజు, నీరటి రాజు, మధు, రాసమల్ల రాజేందర్, లక్ష్మణచారి, హరి లు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

మండలంలోని ముగ్ధంపురం గ్రామంలో స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక చేయూతను అందించారు. ముగ్ధంపురం గ్రామానికి చెందిన ఎస్ఎస్‌సీ 1995-96 బ్యాచ్ చెన్నారావుపేటకు చెందిన ఆరెల్లి ప్రభాకర్ తండ్రి ఆరెల్లి యాకయ్య (78) ఈనెల 16న, అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఆదివారం స్నేహితుడి కుటుంబాన్ని తోటి మిత్రులు పరామర్శించారు. తొలుత యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తోటి మిత్రులు రూ. 15,600ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పాతముగ్ధంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ గౌడ్, పెండ్యాల ప్రభాకర్, కుండె కుమారస్వామి, సంకటి రాజేంద్రప్రసాద్, చల్ల రాజు, గట్ల రాంబాబు, నన్నెబోయిన కుమారస్వామి, వెల్దండి మధు, అమ్మ రవి, కోల రమేష్, శ్రీనివాస్, రమేష్, అనిల్, వీరభద్రయ్య, అశోక్, రాజు ఉన్నారు.

## మిర్యాలగూడ




## గంధం రామకృష్ణ ఆశయసాధనకు కృషి చేద్దాం

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, అక్టోబర్ 26. ప్రభాతవార్త:**



పట్టణంలోని షాబునగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, దివంగత మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ ప్రజాసేవలో ఆయన చేసిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. ఆదివారం రామకృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా బి ఎల్ ఆర్ మాధవి సతీసమేతంగా రామకృష్ణ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడిగా ప్రజాసేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల కొరకు అహర్నిశలు శ్రమించిన ఆయన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్ కుమార్ , కౌన్సిలర్లు మలగం రమేష్, ఆడోతు అశోక్ నాయక్, ఆంగోతు చక్రి నాయక్, బంటు శ్రీనివాస్, అవుట శ్రీనివాస్, ఇంచార్జ్ లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రెచ్చగొట్టే విమర్శలు మానుకోవాలి

**- రైతుసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**దేవరుప్పుల, అక్టోబరు 25 ప్రభాతవార్త :**

బిజెపి నాయకులు ప్రజలను రెచ్చగొట్టే విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షులు దావేరా అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీపై చేస్తున్న విమర్శలను ఖండించారు. లేగ రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీపై విమర్శలుచేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడకుండా రాజకీయ విమర్శలకే పరిమితం కావడం సరికాదని హితవు పలికారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతంలో మార్పులు, వ్యవసాయ రంగంలో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ ప్రభావం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని రైతులకు కూడా వర్తిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులను ముందుగానే అప్రమత్తం చేయడం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై సూచనలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. బీజేపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే విధంగా విమర్శలు చేయకుండా తమపాలనలో ప్రజలకు, రైతులకు ఏంచేశారో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లానాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పల సురేష్ బాబు, ఎండి.షబ్బీర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, ఒడపల్లి రవి, బోనగిరి యాకస్వామి, నల్ల యాదగిరి, జక్కుల గంగరాజు, ధరావత్ యాకన్న, మేడ సాగర్, దౌపతినర్సయ్య, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పులప్రకాష్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, శ్రీను, దేవేందర్, నగేష్, కాడబోయిన సోమన్న, చింత ఉపేందర్, జిలుకర కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పీ ఆర్ సి ని వెంటనే అమలు చేయాలి

## ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్

**నేరేడుచర్ల అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న పే రివిజన్ కమిషన్ ను వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు, ఆయన ఆదివారంనేరేడుచర్లలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2024 తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 రోజుల లో పెండింగ్ డీఏలన్నీ ఇస్తామని, పీఆర్ సిఅమలు చేస్తామని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు,ప్రభుత్వం వెంటనే పే రివిజన్ కమిషన్ నివేదిక తెప్పించుకుని తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పీఆర్ సిఅమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన నాలుగు కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన పాఠశాలలు ఏర్పాటు చేసే బదులు ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు మధ్యాహ్న భోజన ధరలు పెంచాలని, పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని, ప్రభుత్వ బడుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించేలా




ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె. బాలసైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్. సాంబయ్య, నేరేడుచర్ల, గరిడేపల్లి పాలకవీడు మండలాల కమిటీ అధ్యక్షులు ఆర్. శ్రీనయ్య, బి నాగేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, నేరేడు చర్ల మండల ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్య బాబు, టీఎస్ యుటిఎఫ్ నాయకులుఎల్ శ్రీనివాసరావు, నాగాండ్లనరసింహారావు, నేరేడుచర్ల మండల ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఎన్. వెంకటేశ్వర్లు, చల్ల వెంకటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, బి. వెంకట నరసయ్య, గరిడేపల్లి మండల ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఆర్. రవీందర్ రెడ్డి, వై. రామానుజం, ఎండి. మజీదా బేగం, డి. సైదమ్మ, టి. రాఘవరెడ్డి, బి. జైహింద్, ఎల్.వి. శేఖర్, బి. మహేష్, వి. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు రాజ్యాధి కార సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :



యాదవ సోదరులు హక్కులు, రిజ ర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగి సాధించుకోవాలని యాద వ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్య క్షులు బడుగుల నాగార్జున యాదవ్ పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్‌లో యాదవ రాజ్యాధికార సాధన సమి తి ఆధ్వర్యంలో ఆదివా రం నిర్వహించిన రేపటి భవిష్యత్ తరాల కోసం మన రిజర్వేషన్లపై సమా లోచన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ విద్య ఉద్యోగ ఉపాధి, రాజకీయ అవకాశాలు సాధించుకోవడానికి, రిజ ర్వేషన్లు పెంచు కోవడానికి ఉద్యమించాల్సి న సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా హక్కులను అవకాశా లను సాధించుకోవడానికి చేయి చేయి కలుపుకొని ముందుకు నడవాలని కో రారు. ఈ సమావేశం లో హుజూర్ నగర్ పట్టణ యాదవ సంఘం నాయ కులు జక్కుల మల్లయ్య యాదవ్, యాదవ రాజ్యా ధికార సాధన సమితి జిల్లా అధ్యక్షులు గొల్ల మల్లికార్జున్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు వర్రె కవిత యాదవ్, జక్కు ల వెంకటేశ్వర్లు యాదవ్, జక్కుల శంబయ్య యాద వ్, పి ఎ సి ఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాద వ్, గంధం లింగయ్య యాదవ్ గుడిమల్కాపు రం సర్పంచ్ పుల్లేడి శ్రీని వాసరావు యాదవ్, జక్కుల శ్రీరామ్ యాదవ్, చిర్రా శ్రీనివాస్ యాదవ్ మద్దుల నాగరాజు యాద వ్, ముక్కెర్ల మట్టయ్య యాదవ్ జక్కుల కొండలు యాదవ్, జక్కుల నాగరా జు యాదవ్ ఆవుదొడ్డి మహేష్ యాదవ్ చెవుల లింగయ్య యాదవ్ గోల కృష్ణయ్య యాదవ్, ఎల్లా వుల శివశంకర యాదవ్, కుంటిగొర్ల నవీన్ యాదవ్ పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ పట్టణ గ్రామ కమిటీల ఏర్పాటు

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :

త్వరలో గ్రామ పట్టణ స్థా యి లో ఎమ్మార్పీ ఎస్ కమిటీలను ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చింతాబాబు మాదిగ సూ ర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎ స్ జిల్లా ఇంచార్జ్ మేళ్ల చె రువు ముక్కంటి అన్నారు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ ఆదేశాలతో ఆదివారం హుజూర్ నగర్ పట్టణం లోని హాలు లో ఎమ్మార్పీ ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ని యోజకవర్గ ఇన్చార్జ్ రావూ రి విజయ భాస్కర్ అధ్య క్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో వారు పాల్గొ ని మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజక వర్గా ల్లో అన్ని స్థాయిల్లో నిర్మా ణ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్క ర్ స్కీం కింద 12 లక్షలు పథకం వెంటనే అమలు చేయాలని కోరారు. నూత న కమిటీల ఏర్పాటు కో సం హుజూర్ నగర్ నియోజకవర్గంలో హుజూర్ నగర్ మండల ఇన్చార్జిగా రణపంగు అశోక్, మేళ్ల చెరువుకు కుక్కల సుధాకర్, చింతల పాలెంనకు కణితి ప్రశాంత్, గరిడేపల్లి కి నందిపాటి రమేష్, పాలకీడు కు కడప పెంటయ్య. నేరేడుచర్లకు పెద్దపంగు కాటమయ్యల ను నియమించారు.ఈ సమావేశంలో రాష్ట్ర నా యకులు మిద్దె వెంకన్న, పిడమర్తి వెంకటనారాయ ణలు పాల్గొన్నారు



# అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

పాలకీడు,అక్టోబర్,25, ప్రభాతవార్త



సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు రాజు రాథోడ్ ఉమ్మడి నల్లగొండ -వరంగల్-ఖమ్మం పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్ట భద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు రాజు రాథోడ్ పిలుపు నిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగు తున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 2026 నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు దరఖాస్తుకు చివరి తేదీ కావడంతో చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు ఫారం18 ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్నవారు కూడా ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు అవసరమైన విద్యార్హత ధ్రువ పత్రాలను సమర్పించాలని సూచించారు. పట్టభద్రులు ప్రజాస్వామ్యంలో తమ భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని, తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసుకోవాలని రాజు రాథోడ్ కోరారు. ముఖ్యంగా యువత, నిరుద్యోగ పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు రంగాల్లో పనిచేసే డిగ్రీ అర్హత కలిగిన వారు ఈ ప్రక్రియపై అవగాహన పెంచుకొని, అర్హత ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.




# వికాస తరంగిణి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 25, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్ట ణంలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామా నుజ చినజీయర్ స్వామి 70వ పుట్టినరోజు సంద ర్భంగా 700 మంది పేద మహిళలకు అధ్యక్షురాలు కొత్త కళావతి చీరలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లా డుతూ ప్రతి సంవత్సరం వికాస తరంగిణి ఆధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమా లు నిర్వహించడం అభి నందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో పెరికే కార్పొరేషన్ చైర్మ న్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రె స్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, అట్లూరి మంజు ల, ఉప్పల రమేష్, పెం డ్యాల నాని, గరినే ఉమా మహేశ్వరి శ్రీధర్, కొత్త నాగ రాజు హరిప్రియ, మాధవ మ్మ గర్రె భారతమ్మ ఆరేటి లక్ష్మీ రాజ్యలక్ష్మి పెద్ద ఎ త్తున మహిళలు పాల్గొన్నా రు.

# రైల్వే లైన్‌కు మట్టి తోలే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

పాలకీడు, అక్టోబర్,25, ప్రభాతవార్త



పాలకీడు మండలంలోని శూన్యపహాడ్ ఊరి మధ్యలో రైల్వే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జాన్ పహాడ్ చెరువు నుండి దామరచర్ల రైల్వే లైన్ కోసం మట్టిని తోలుతున్నారు. మధ్యలో ఉన్న శూన్యపహాడ్ గ్రామం నుండి 20 ట్రిప్పర్లు ఊరి మధ్యలో నుంచి టిప్పర్లు మట్టిని తీసుకుని వెళ్తున్నాయి. ఈ రోడ్డు మొత్తం గుంతల మాయమై సైకిల్ మోటార్ మీద వెళ్లే వాళ్లకు కార్లపై వెళ్లే వాళ్లకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈరోజు ఒక ట్రిప్పర్ పంచరై ఊరి మధ్యలో అర్లోడ్ చేయడం జరిగింది దానివల్ల పక్కనే ఉన్న ఇండ్లలో దుమ్ము దూళీలు వల్ల అనారోగ్యాన్ని గురవుతున్నారని రైల్వే కాంట్రాక్టు పై చర్య తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పాలకీడు మండల అధ్యక్షులు రమావత్ నరి నాయక్ గ్రామ ప్రజలతో కలిసి డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య



**అందరికీ ఉచిత విద్య ప్రజా ప్రభుత్వం లక్ష్యం**
**రూ.200 కోట్లతో జగిత్యాల జిల్లా తాటిపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం**
**25 ఎకరాల్లో 2,500 మంది విద్యార్థులకు ఆధునిక వసతులతో విద్య**
**వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనీసం 10 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో తరగతుల ప్రారంభానికి చర్యలు**
**గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు**
**విద్య, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం**
**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ**

**మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్..**

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు మంత్రుల శంకుస్థాపజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించి, వారి జీవితాల్లో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆదివారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తన రాజకీయ ప్రస్థానం విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైందని తెలిపారు. పేద ప్రజలకు అందించగలిగే అత్యంత విలువైన సంపద విద్యేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన కులగణనలోనూ విద్య ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్న విషయం స్పష్టమైందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని, గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న ఎంతోమంది నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాష్ట్రంలోని 326 మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లో కేవలం 26 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఒకే ప్రాంగణంలో నాలుగు గురుకుల విద్యాసంస్థలకు అవసరమైన భవనాలను నిర్మించేలా చర్యలు చేపట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరూ ఒకే చోట విద్యనభ్యసించేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనీసం 10 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు పేర్కొన్నారు. గురుకులాలకు సంబంధించిన బిల్లులను గ్రీన్ ఛానల్ ద్వారా క్రమం తప్పకుండా చెల్లించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యంప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పెట్టుబడి సాయం పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్ల మేర రుణమాఫీ చేశామని, రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా 75 వేల ఉద్యోగాల నియామకాలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.సూపర్ ఎల్‌నినోను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల సూపర్ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడ్డాయని, రాష్ట్రంలో కరువును ఎదుర్కొనేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రకృతి పరిస్థితులను రాజకీయాలకు ముడిపెట్టి విమర్శలు చేయడం సరికాదన్నారు.గతంలో కొండగట్టు బస్సు ప్రమాదం, కరోనా వంటి సంక్షోభాలు ఎదురైనప్పుడు తాము అప్పటి ప్రభుత్వాన్ని నిందించలేదని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి నిల్వలను పెంచేందుకు కుంటలు, వ్యవసాయ భూముల వద్ద పంట కుంటల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటూ భూగర్భ జలాల పెంపునకు కృషి చేస్తున్నట్లు వివరించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో విద్యారంగానికి భారీ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారని తెలిపారు. జగిత్యాలలో ఇటీవల కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. తాటిపల్లిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో గురుకులాలకు సొంత భవనాలు, నాణ్యమైన ఆహారం వంటి సదుపాయాల కల్పనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని పేర్కొంటూ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పిస్తోందన్నారు. డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంపుతో పాటు నాణ్యమైన భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్నట్లు తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితుల నేపథ్యంలో నీటి సంరక్షణకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సూచనల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సూపర్ ఎల్‌నినోను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ధర్మపురి బస్ డిపోను కోరిన వెంటనే మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ద్వారా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. తాటిపల్లిలో 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2,600 మంది విద్యార్థులకు ఉపయోగపడేలా ఏడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకువస్తూ ముఖ్యమంత్రి స్వయంగా విద్యారంగ అభివృద్ధిపై పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచడంతో పాటు నాణ్యమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నైపుణ్య శిక్షణ అందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం రాష్ట్రంపై సుమారు రూ.8.12 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని, ప్రస్తుతం వడ్డీ చెల్లింపుల భారం అధికంగా ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కొత్త రేషన్ కార్డుల మంజూరు, రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో జగిత్యాల జిల్లాలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్య, సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా సాగినప్పుడే సమాజంలో సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, తాటిపల్లిలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 2,600 మంది విద్యార్థులకు విద్యనందించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.నిర్మాణ పనులను 18 నెలల్లో ఎనిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా అర్చనలు, జలాభిషేకములు

**మేళ్ళచెర్వుఅక్టోబర్25, ప్రభాతవార్త :**

ముత్యాలమ్మ, అంకమ్మ, యల్లమ్మ, బంగారమ్మ, పోచమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మ, అమ్మవార్ల గ్రామ దేవతల ఆలయాలలో ఆదివారం జలాభిషేకములు ఘనంగా జరిగాయి. తదుపరి కుంకుమ పూజలు, ఆచార సాంప్రదాయ వివిధ పూజలు, మంగళ హారతులు, గుడిసేవలు, దైవనామస్మరన భజన కార్యక్రమాలు, వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం సందర్భంగా గ్రామ దేవతలకు భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్నినో ప్రభావమును, కరువు పరిస్థితులను తొలగించి, ప్రజలందరికి మేలు చేయాలని, ప్రజలందరికి అండగా ఉండాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమాలలో వేద పండితులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రక్తదానంతో.. ప్రాణదానం

**గరిడేపల్లి,అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

రక్తదానంతో ప్రాణదాతలు కావాలని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు.రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పిలుపుని చ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగం గా జిల్లా ఎస్పీ కే.నరసింహా ఆదేశాల మేరకు కల్మల్ చెరువు రోడ్డు చౌరస్తాలో పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ యువత రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం ప్రాణాల ర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల న్నారు.2026 అక్టోబర్ 26 న నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో మండల యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృం దం సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీయ నిత్యాన్న సత్రము అయోధ్య ధర్మకర్తగా బడుగు బాలరాజు ఎంపిక





**చౌటుప్పల్, అక్టోబర్ 25 ప్రభాతవా**

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులతో సకల సౌకర్యాలతో భక్తులకు నివాస, భోజన వసతికై అయోధ్యలో నిర్మించనున్న శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీయ నిత్యాన్న సత్రము అయోధ్య ధర్మకర్తగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ భవనా ఋషి కళానికేతన్ అధ్యక్షులు బడుగు బాలరాజు ఎంపికయ్యారు. గత కొన్ని దశాబ్దాలుగా చౌటుప్పల్ కి చెందిన శ్రీ భవన రుషి కళానికేతన్ ద్వారా హిందూ సనాతన, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక వికాసానికి చేస్తున్న భగవత్ సేవలను గుర్తించి ధర్మకర్తగా నియమించనైనది. తన ఎంపికకు సహకరించిన అఖిల భారత పద్మశాలీయ నిత్య అన్న సత్రముల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్, అయోధ్య అన్న సత్ర అధ్యక్షులు భూరం శంకర్, కార్యదర్శులు గజం గురునాథం లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పద్మశాలీయుల సహకారముతో అయోధ్యలో నిర్మించనున్న శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీయ నిత్య అన్న సత్రం తోడ్పాటుకు నా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తనపై ఉంచిన అపార నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిత్యం సత్ర పురోభివృద్ధికి తల వంతు సహాయ సహకారాలను అందిస్తానని బడుగు బాలరాజు స్పష్టం చేశారు. కాగా అయోధ్యలో నిర్మిస్తున్న శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీల నిత్య అన్నదాన సత్ర ధర్మకర్తగా బడుగు బలరాదు ఎంపిక పట్ల శ్రీ భవనా రుషి కళానికేతన్ ప్రతినిధులు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చత్రకానిగూడెం కోడళ్ల ఆత్మీయ సమ్మేళనం

**బీబీనగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**







సాధారణంగా పూర్వ విద్యార్థులు, కాలనీవాసులు, ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులు ఆలుమిని పేరుతో ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో స్థిరపడిన వారు కూడా ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటారు. సంస్థలు రాజకీయ పార్టీలు కూడా ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తుంటాయి. అందరూ ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు.ఫ్రెండ్స్ గెట్ టుగెదర్ , ఓల్డ్ స్టూడెంట్స్ కలవడం వంటి అనేక సమ్మేళనాలకు భిన్నంగా ఒక గ్రామానికి చెందిన ఆడపడుచులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం విన్నాము కానీ ఒకే గ్రామానికి చెందిన కోడళ్ళు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం మీరు చూశారా...యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు పరిధిలోని చాత్రకాని గూడెం గ్రామానికి చెందిన కోడళ్ళు అందరికీ భిన్నంగా ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. నాలుగు తరాల చెందిన కోడళ్ళు ఒకచోట చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా చెంచా గోలి, సూది దారం, బెలూన్ బ్లాస్టింగ్, డంశార్డ్స్, అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, దాండియా తదితర ఆటలు ఆడారు. పాటలు పాడారు.ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.చేరి ఆత్మీయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా చెంచా గోలి, సూది దారం, బెలూన్ బ్లాస్టింగ్, డంశార్డ్స్, అంత్యాక్షరి, మ్యూజికల్ చైర్, దాండియా తదితర ఆటలు ఆడారు. పాటలు పాడారు.ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీలత, భావన, శ్రీలత, చింతల మంజుల, బద్దం సుమ, వాకిటి అనిత, పారిజాత, సరస్వతి, కలమ్మ, భారతి, అనిత, ప్రభావతి, ఏనుగు రాజిత, అనిత, అంజమ్మ, బద్దం మనెమ్మ, వాటికి బాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**నూతనకల్, అక్టోబర్ 25 ప్రభాత వార్త..**

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి పట్టబద్రులు మద్దతు తెలవె ాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యావంతుడైన సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించినట్లయితే నిరుద్యోగుల పట్ల పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తాడని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండ గాని సైదులు కోల నరేష్ బంటు శ్రీను శివ ఇటికాల సైదులు కుశలవ వెంకటయ్య రాజు శీను రవి పాల్గొన్నారు.






## అంబేద్కర్ యువజన సంఘం సత్కారం



**రాజాపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలో డాక్టర్ చింతల రవీందర్ సుప్రియ ల కుమార్తె మెడికల్ సీటు సాధించినందుకు అంబేద్కర్ యువజన సంఘం వారు ఆదివారం శాలువా తో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ..అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు .. పాల్గొన్నారు

## మున్సిపాలిటీగా మారినా.. ఆరో వార్డులో అంత్యక్రియలకు అంధకారమే!

స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజల అవస్థలు

**ఆలేరు, అక్టోబర్ 25 (ప్రభాతవార్త)**



:ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బహదూర్‌పేటలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళ అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇటీవల బహదూర్‌పేటకు చెందిన ఖమ్మంపల్లి లక్ష్మయ్య మృతి చెందడంతో రాత్రి ఏడు గంటలు దాటిన తర్వాత అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. స్మశానవాటికలో వెలుతురు లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీగా ఏర్పడినా తమ వార్డులో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని ప్రజలు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహదూర్‌పేట స్మశానవాటికలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, తగినంత వెలుతురు వచ్చేలా వీధి దీపాలు అమర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడే ఎమ్మెల్యే రాక కట్ట మల్లారెడ్డి

**నూతనకల్.. అక్టోబర్ 26 ప్రభాతవార్త..**



నేడే మండల కేంద్రానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యక్రమాలపై సమీక్ష. సామర్థ్య వృద్ధి పై జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ

**రోల వాగు ప్రాజెక్టుకు మహర్దశ**

**రైతుల చిరకాల స్వప్నం సాకారం దిశగా అడుగులు. .**

**మండల ముఖ్య నాయకులతో కలిసి**

**కలెక్టర్ తో ముఖాముఖి.**

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమం, బీర్పూర్ మండల అభివృద్ధి ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా మండల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రోల వాగు ప్రాజెక్టు సాధనలో మరో చారిత్రాత్మక ముందడుగు పడింది. ప్రాజెక్టుకు అవసరమైన 43 ఎకరాల భూ కేటాయింపు ప్రక్రియ పూర్తిగా ముగియడంతో, దశాబ్దాల నాటి రైతుల సాగునీటి కల సాకారమయ్యే దిశగా మార్గం సుగమమైంది. బీర్పూర్ మండల ప్రజలకు ప్రధాన వరప్రదాయని అయిన రోల వాగు ప్రాజెక్టు భూ కేటాయింపు పూర్తి కావడంతో, భవిష్యత్తులో పూర్తిస్థాయిలో నీటిమట్టాన్ని స్టోరేజ్ చేసుకోవడానికి అద్భుతమైన అవకాశాలు ఏర్పడ్డాయి. దీనివల్ల స్థానిక రైతాంగానికి సాగునీటి ఎద్దడి పూర్తిగా తొలగిపోయి, వ్యవసాయ రంగం మరింత కళకళ లాడుతుందని పీఏసీఎస్ చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజగోపాలరావు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తయిన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలోని మండల ముఖ్య నాయకుల బృందం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను కలిసి ప్రత్యేకంగా వివరించింది. అనుమతులకు సంబంధించిన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయినట్లు కలెక్టర్‌కు తెలియజేస్తూ, ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు నాయకులు



ధన్యవాదాలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పత్రాల అందజేత రోల వాగు ప్రాజెక్టు అనుమతులు మరియు భూ కేటా యింపునకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు వెల్లడించారు. ప్రాధాన్యతా ప్రాజెక్టుగా దీనిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. విద్యా రంగానికీ పెద్దపీ టకేవలం సాగునీటి రంగమే కాకుండా విద్యారంగ సమస్యల పరిష్కారానికే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారు. మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల (కేజీబీవీ) విద్యార్థులు ఎదుర్కొంటున్న వసతి సమస్యను గుర్తించి, స్థానిక తాత్కాలిక భవనాలను పరిశీలించి వాటికి పూర్తిస్థాయి అనుమతులు మంజూరయ్యేలా చొరవ చూపారు. ప్రజల కోసం, రైతుల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న రైతు నాయకుడు డాక్టర్ సంజయ్ కుమార్ అని, ఆయన కృషితోనే బీర్పూర్ మండలం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు.

## ఉక్రెయిన్ నుంచి స్వగ్రామానికి జగిత్యాల కార్మికుడి మృతదేహం

### ఫలించిన ఎమ్మెల్యే, మంత్రి కృషి



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** ఉక్రెయిన్‌లో రష్యా జరిపిన క్షిపణి దాడిలో దుర్మరణం చెందిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామా నికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృత దేహం ఎట్టకేలకు స్వదేశానికి చేరుకోనుంది. కాంక్రీట్ కార్మికుడిగా ఉక్రెయిన్ వెళ్లిన సుదర్శన్ సెప్టెంబర్ 1న జరిగిన దాడుల్లో మృతి చెందగా, ఈ ఘటనపై స్థానిక పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నేపథ్యంలో మృతదేహం అప్పగింతకు దాదాపు రెండు నెలల సమయం పట్టింది. బాధితుడి భార్య భార్గవి ఇటీవల హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'లో విన్నవించుకోవడంతో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ వ్యవహారంపై ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించే ప్రక్రియ వేగవంతమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం ఉక్రెయిన్‌లోని భారత రాయబారి అంజనీ కుమార్‌తో సంప్రదింపులు జరిపి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉక్రెయిన్ గగనతలంలో విమానాల రాకపోకలపై ఆంక్షలు అమల్లో ఉన్నందున మృతదేహాన్ని మొదట రోడ్డు మార్గంలో పోలాండ్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి 'కేఎల్ఎమ్ రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్' విమానం ద్వారా నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్ మీదుగా హైదరాబాద్‌కు రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 29న ప్రారంభమయ్యే ఈ ప్రయాణం అనంతరం అక్టోబర్ 31 తెల్లవారుజామున మృతదేహం హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనుంది. విమానాశ్రయం నుంచి మృతదేహాన్ని నేరుగా హస్నాబాద్‌కు తరలించి అంత్యక్రియలు నిర్వహించేందుకు అధికారులు, కుటుంబ సభ్యులు సిద్ధమవుతున్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఘనంగా చతుర్దశి పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త**

ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి, ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఉషా ఛాయా సమేత శ్రీ సూర్య నారాయణ స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం సూర్యభగవానునికి ప్రీతిపాత్రమైన దినం కావడంతో స్వామివారికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం జరిపించారు. అనంతరం భక్తులందరూ కలిసి సామూహికంగా ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణం చేశారు. విశేష అలంకరణ అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారి ప్రత్యేక పల్లకి సేవ కన్నులపండువగా సాగింది. ఈ సందర్భంగా భక్తులు తమ కోరికలు నెరవేరాలని సూర్యభగవానునికి భక్తితో ముడుపులు కట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆరోగ్యప్రదాయిని అయిన ఖిఅమృత నిర్గుండిఖి కషాయాన్ని ఉచితంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కాడార్ల రాజేందర్, లక్ష్మీనారాయణ జ్యోతి దంపతులు, కావ్యశ్రీ, ఆలయ అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడవాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో సత్యనారాయణ స్వామి పూజ

**హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్,**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ నివాసంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సత్య నారాయణ స్వామి పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్య క్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు గజెంగి నందయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖులు శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆడవాల జ్యోతి లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆధ్యాత్మిక వాతావరణంలో కొంతసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల స్మరణం

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యాం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా డాక్టర్ వేణు గోపాల్, గౌరవ అతిథులుగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మున్నా బాయ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని యువతకు పిలుపునిచ్చారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ మూడు సూక్తులను చదువుకోండి, పోరాడండి, సంఘటీతమ్ కండి, ఇదే అంబేద్కర్ సందేశం అని వివరిస్తూ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మున్నా భాయ్ , మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు చిత్రారి ప్రభాకర్, దళిత సంఘాల సీనియర్ నాయకుడు దుమాల గంగాధర్, అనంతుల కాంతన్న, రుద్ర మనోహర్, సంకె మహేశ్, కండ్ల లక్ష్మణ్, అశోక్, గిద్దె శంకరయ్య, బొల్లం ప్రభాకర్, పాలోజి సత్యం, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పలిగిరి 25 వసంతాల పాటల పండుగ

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..**



జానపద గాయకుడు, రచయిత, తెలంగాణ ఉద్యమ కారుడు పలిగిరి రాజేందర్ 25 వసంతాల పాటల ప్రస్థానం ఆద్యంతం రక్తి కట్టించింది. ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 సంవత్సరాలలో పలిగిరి రాజేందర్ అనుభవాలను కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గానకోకిల అధినేతలు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్ లు కొనియాడారు. దాదాపు ఉమ్మడి జిల్లాకు చెందిన 200 కళా కారులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పలిగిరి రాజేందర్ ను కళా కారులందరు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తన ఉన్నతికి కారణమైన తల్లి దండ్రులను రాజేందర్ ఘనంగా సన్మానించాడు, యూ ట్యూబ్ ఫేం బోగే అశోక్ వాఖ్యానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బుర్ర సతీష్ గౌడ్, ఒరుగంటి శేఖర్, గడ్డం రమేష్, అభి, పొద్దుపొడుపు శంకర్, దేవరశెట్టి జనార్ధన్, పులి గోవర్ధన్, కొప్పుల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## షౌకత్ అలీ కుటుంబాన్ని పరామర్శించిన డా. రఘు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**

ప్రజాజ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ తండ్రి షౌకత్ అలీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కోరుట్లలోని వారి నివాసానికి తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. రఘు వెంట టీఆర్ఎస్ నాయకులు సుఖేందర్ గౌడ్, అజహార్ భాయ్ ఉన్నారు.

# స్వర్ణగిరిలో వరుణ యాగానికి చిన్న జీయర్ స్వామి మంగళాశాసనం







**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త:**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, నీటి కొరతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో లోకకల్యాణం, సమస్త ప్రాణుల క్షేమం కోసం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగం నిర్వహించాలని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళాశాసనం చేశారు. మరో రెండు రోజుల్లో యాగం నిర్వహించేలా సంకల్పం ప్రకటించారు. ప్రకృతి సమతుల్యత, జల సంరక్షణ ఆవశ్యకతను భక్తులకు వివరించి, వర్షాల కోసం వరుణ యాగాలు నిర్వహించే సంప్రదాయాన్ని గుర్తుచేశారు.తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరిలో జరుగుతున్న పవిత్రోత్సవాలకు చిన్న జీయర్ స్వామి ఆదివారం హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు కుటుంబసమేతంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యయనోత్సవ మండపంలో భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. శ్రీ గోదాదేవి అమ్మవారి తిరుప్పావైలోని నాలుగో పాశురాన్ని పఠిస్తూ, శ్రీమన్నారాయణుడి కృపకు పాత్రులు కావాలని భక్తులకు సూచించారు.పవిత్రోత్సవాల్లో నాలుగో రోజు వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం అర్చకులు చతుస్థానార్చన నిర్వహించగా, అనంతరం లక్షీ ్మ మండపంలోని యాగశాలలో అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య చేపట్టారు. వైదిక క్రతువులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.మరోవైపు స్వర్ణగిరీశుడు చిన్న శేష వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం సర్వభూపాల వాహనంపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. గోవింద నామస్మరణతో మానేపల్లి హిల్స్‌లోని స్వర్ణగిరి క్షేత్రం మార్మోగింది. వాహన సేవలను తిలకించేందుకు వచ్చిన భక్తులు స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు, చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ, గోపీకృష్ణ కుటుంబసమేతంగా పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్‌కు**

**తరలుతున్న ధాన్యం.**

**. అన్నదాతకు అందని గిట్టుబాటు**

**రైతు కష్టానికి ధర కోత..**

# కొనుగోలు కేంద్రాలుగా మారిన వేబ్రిడ్జి కాంటాలు..



**యాదాద్రి భువనగిరి బ్యూరో, (ప్రభాతవార్త):**

:పంట పండించేది రైతు.. చెమటోడ్చేది రైతు.. అప్పులు చేసి పెట్టుబడి పెట్టేది రైతు.. తీరా పంట చేతికొచ్చాక దాని ధరను నిర్ణయించేది మాత్రం వ్యాపారులు! ప్రకృతి ప్రకోపాలు, ఎల్‌నినో ముప్పు, పెట్టుబడి భారాలు, అప్పుల ఒత్తిళ్లతో సతమతమవుతున్న అన్నదాతకు అండగా నిలవాల్సిన వ్యవస్థలు ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఒకవైపు.. క్షేత్రస్థాయిలో రైతుకు దక్కుతున్న ధర మరోవైపు! వేబ్రిడ్జి కాంటాలే కొనుగోలు కేంద్రాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు, వ్యాపారుల మధ్య సిండికేట్ వ్యవహారాలు, ధాన్యానికి ధర కోతలు, మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు తరలుతున్న వడ్లు.. వెరసి యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం మార్కెటింగ్ వ్యవస్థపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పంట చేతికొచ్చిన వేళ రైతు ఇంట్లో సిరులు కురవాల్సింది పోయి అప్పుల లెక్కలే మిగులుతున్నాయి. రైతు శ్రమకు గిట్టుబాటు దక్కకపోతే లాభపడుతున్నదెవరు? రైతు పంటకు ధర నిర్ణయించే అధికారం ఎవరి చేతుల్లో ఉంది? కొనుగోలు వ్యవస్థను పర్యవేక్షి ంచాల్సిన యంత్రాంగం ఏం చేస్తోంది? అన్న ప్రశ్నలు అన్నదాతలను వేధిస్తున్నాయి.

**కోతలు ముమ్మరం..**

జిల్లాలోని గుండాల, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, పోచంపల్లి, మోటకొండూరు, ఆలేరు తదితర మండలాల్లో వరి కోతలు ముమ్మరమవుతున్నాయి. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన రైతులు పంటను ఇంటికి చేర్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. అయితే కోతలు, నూర్పిళ్లు, రవాణా ఖర్చులు, కూలీల చెల్లింపులు ఒకవైపు.. పాత అప్పుల వడ్డీలు, కొత్త పెట్టుబడుల బకాయిలు మరోవైపు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సకాలంలో బ్యాంకు పంట రుణాలు అందకపోవడంతో చాలామంది ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేశారు. ఇప్పుడు పంట అమ్మకంలో ఆలస్యమైనా, ధర తగ్గినా ఆ భారం నేరుగా రైతు నెత్తినే పడుతోంది.

**మద్దతు ధర కాగితాలకేనా?.**

.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతుకు భరోసా కల్పించాల్సి ఉంది. కానీ పంట చేతికొచ్చిన వెంటనే నగదు అవసరాలు వెంటాడుతుండటంతో రైతులు మార్కెట్లో తమకు నచ్చిన ధర వచ్చే వరకు వేచి చూసే పరిస్థితిలో లేరు. అప్పులు తీర్చాలి.. కూలీలకు డబ్బులు చెల్లించాలి.. తదుపరి పంటకు పెట్టుబడి సమకూర్చుకోవాలి. ఈ అత్యవసరాలే రైతుల బలహీనతగా మారుతున్నాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది.ప్రైవేట్ వ్యాపారులు తొలుత ఆకర్షణీయమైన ధరలు చెబుతూ రైతులను తమవైపు తిప్పుకుని, తీరా ధాన్యం తూకం వేసే సమయంలో తేమ, నాణ్యత, ఇతర కారణాలు చూపుతూ ధర తగ్గిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూకంలో కోతలు, నాణ్యత పేరుతో తగ్గింపులు చోటుచేసుకుంటే రైతుకు రావాల్సిన అసలు మొత్తం మరింత తగ్గిపోతోంది. అయితే ఏ ప్రాంతంలో ఎంత ధరకు కొనుగోలు చేస్తున్నారు, మద్దతు ధరతో పోలిస్తే ఎంత వ్యత్యాసం ఉంది, తూకం లేదా నాణ్యత పేరుతో ఎంతమేర కోతలు విధిస్తున్నారనే అంశాలపై అధికారిక గణాంకాలు, క్షేత్రస్థాయి పరిశీలన అవసరం.

**వేబ్రిడ్జి కాంటాలే కొనుగోలు కేంద్రాలు.**

.ధాన్యం కొనుగోలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఉండాల్సి ఉండగా, కొన్ని ప్రాంతాల్లో వేబ్రిడ్జి కాంటాల వద్దే వ్యాపార లావాదేవీలు సాగుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతులు తమ ధాన్యాన్ని తీసుకెళ్లి తూకం వేయించుకునే కాంటాలే కొనుగోలు కేంద్రాల మాదిరిగా మారుతున్నాయన్న ఆరోపణలు మార్కెట్ వ్యవహారాలపై అనుమానాలను పెంచుతున్నాయి. తూకం ఎంత వేశారు?వ్యాపారుల కొనుగోళ్లలో తూకం, ధర, చెల్లింపుల వివరాలను నమోదు చేయడం, రైతుకు రసీదు అందించడం, కాంటాల తూకాలను తనిఖీ చేయడం వంటి చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**సిండికేట్ నీడలో అన్నదాత.**

..వ్యాపారులు పరస్పరం పోటీ పడి రైతుకు మెరుగైన ధర అందించాల్సి ఉండగా, కొందరు ఒకే విధమైన ధరలను ప్రతిపాదిస్తూ కొనుగోళ్లు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారుల మధ్య కుమ్మక్కు జరిగితే రైతుకు ప్రత్యామ్నాయం తగ్గి, వారు చెప్పిన ధరకు ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కువ ధర ఇచ్చే కొనుగోలుదారుడి కోసం వెతికినా ప్రయోజనం లేకుండా పోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.అయితే వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడ్డారనే ఆరోపణలకు నిర్ధారణ కావాల్సి ఉంది. వివిధ ప్రాంతాల్లో కొనుగోలు ధరలను పోల్చడం, వ్యాపారుల లావాదేవీలను పరిశీలించడం, రైతుల ఫిర్యాదులను స్వీకరించడం ద్వారా వాస్తవాలను వెలికితీయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. చీ

**ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యం తరలింపు.**

..జిల్లాలో పండిన ధాన్యం ఇతర ప్రాంతాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు తరలుతున్నదన్న అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. ధాన్యం తరలింపునకు రవాణా ఖర్చులు, స్థానిక కొనుగోలు ధరలు, ఇతర ప్రాంతాల్లో లభించే ధరలు వంటి అంశాలు కారణమవుతుండవచ్చు. అయితే ఎంత పరిమాణంలో ధాన్యం తరలుతోంది? ఏ మార్గాల్లో వెళ్తోంది? స్థానికంగా కొనుగోలు వ్యవస్థ బలహీనంగా ఉండటమే కారణమా? అనే అంశాలపై స్పష్టమైన సమాచారం వెలుగులోకి రావాల్సి ఉంది. పర్యవేక్షణ అవసరమని రైతులు అభిప్రాయపడుతున్నారు.